# సెంటర్ సెన్సేషన్

*

## జోశ్యుల నాగభూషణరావు

# బొడ్డుమల్లి

*

వైజాగ్ వెళ్లుటకై గోదావరి ఎక్స్‌ప్రెస్... ఎనౌన్స్‌మెంట్ వినిపించిన తరువాత కంగారుగా కంపార్ట్‌మెంట్‌లో నుండి కిందికి దిగి పరుగులాంటి నడకతో వెళ్ళి మూరెడు మల్లెపూల చెండుకొని రెట్టించిన వేగంతో బాణంలా దూసుకువచ్చి కదులుతున్న ట్రైన్‌లోకి ఎక్కాడు రాజా.

అంతవరకూ అతని చర్యలను క్రీగంట గమనిస్తున్న రాణికి అతని ప్రవర్తన వింతగా అనిపించింది.

అందం, ఆరోగ్యం, రంగూ హంగూ ఉన్నవాడే!

అయితే మాత్రం పక్కన భార్య లేకుండా పక్కలోకి పూలెందుకో?

ఎందుకయితే తనకెందుకు?

ఆమె ఏ తప్పూ చేయకపోయినా తప్పించుకు పోవాలనే ఆలోచన లేకపోయినా కంటికి నిండుగా నజరైన మగవాడు కనిపిస్తే మాత్రం చూడకుండా ఉండలేదు.

ముప్ఫయి రెండేళ్ళ వయసులో కనీసం ఆమాత్రం కోర్కెనా తీర్చుకోవడం దోషం కాదని ఆమె భావన!

అందుకే రాజాని చూసింది.

రోజా మొగ్గలా పులకరించింది.

ట్రైన్ కాజీపేట దాటింది.

కంపార్ట్‌మెంట్‌లో అందరూ తెచ్చుకున్న ఫలహారాలో, ఆర్డర్ ఇచ్చిన భోజనాలో ముగించేశారు.

అప్పటివరకూ విండో పక్కగా కూర్చుని బయటకు చూస్తూ ఏదో ఆలోచిస్తున్న అతను అరిస్ట్రోకాటిక్ బ్రీఫ్‌కేస్‌లోనుంచి డైరీలాంటి బుక్ తీసి ఏదో రాయసాగాడు.

అతను రాయడం ఆపి బాత్‌రూమ్ వైపుకు వెళ్ళాడు.

ఆమెలో ఆత్రుత. అతను ఏమి రాశాడో చూడాలని!

ఛ! పరాయివాళ్ళ డైరీ చదవడం తప్పు కదూ!

ఏం కాదు!

తన మనసుపై అంతగా చెరగని ముద్రవేసినవాడు మనసైనవాడు అవుతాడుగానీ పరాయివాడు ఎలా అవుతాడు?

అర నిమిషంకన్నా ఎక్కువ టైమ్ వేస్ట్ చెయ్యలేదు. అతని డైరీని చేతిలోకి తీసుకుంది.

ఒకసారి చుట్టూ కలియజూసింది.

ఎవరూ ఈ లోకంలో లేరు.

అంతే!

అతని నయనాలు మీనాలై ఆ అక్షరాల వెంట తుళ్ళితుళ్ళి గెంతసాగాయి.

"నీవెవరో నేనెవరో<br>
ఓ సుకుమారీ<br>
నా కవితా కుమారీ<br>
కలిసే తనువు<br>
కుమిలే మనసు<br>
కరిగే వయసుకు<br>
బంధాలే!<br>
నా ఆశల పల్లకి<br>
కూలిపోయినా<br>
నీ మల్లెల నవ్వులే<br>
చాలునులే!"

ఏమిటి? ఇతను పొయెటా? ఎవరి గురించి రాసుంటాడు?

కొంపతీసి తన గురించి కాదు గదా?

కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కి అతని సీట్లో కూర్చుంటూ ఓరగా తన కళ్ళలో కళ్ళు పెట్టి ఒక్కసారి చూశాడు.

అయినా ఆ చూపులే చాలు సూదంటు రాయిలా తన గుండె లోతులలోకి దిగి తనని పిచ్చిదాన్నిచేసి అతనివైపే రెప్పయినా వాల్చకుండా చేసేందుకు.

ఎంత బాగా రాశాడు. తప్పకుండా తన గురించే రాసి వుంటాడు.

తన నవ్వు మల్లెల జల్లులా అతడిని పరవశింప జేసిందా?

ఆ పుస్తకం అక్కడ పెట్టి తన సీట్లో కూర్చుని ఆలోచించసాగింది.

ఇంతలో అతను వచ్చాడు.

బుక్ లోపల పెట్టి బ్రీఫ్‌కేస్‌లో నుండి ఒక యాపిల్ తీసి నాప్‌కిన్‌తో శుభ్రంగా తుడిచి నైఫ్‌తో మధ్యకి కట్‌చేసి అప్పుడు తలెత్తి ఆమెవంక చూశాడు.

ఆ చూపుల పదునుకి తాళలేక అంతవరకూ అతడినే చూస్తున్న ఆమె తల దించుకుంది.

సరీగా అప్పుడే ఆమె ఒళ్ళోకి వచ్చిపడింది సగం యాపిల్‌ముక్క.

రివ్వున తలెత్తిన ఆమె కళ్ళలోకి చిలిపిగా చూస్తూ "ఫరవాలేదు తీసుకోండి సగం సగం" అన్నాడు.

అతని చూపులతోనే వేష్టలుడిగిన దానిలా తయారైన ఆమె శాంత గంభీరమైన అతని మాటలు వినేసరికి నాదస్వరం ముందు నాగుపాములా తలాడించసాగింది.

ఇద్దరూ యాపిల్ ముక్కను చేతుల్లోకి తీసుకున్నారు.

ఒక్కరూ నోట్లో పెట్టుకోలేదు.

ఒకరి కళ్ళలోకి ఒకరు తదేకంగా తమకంగా చూసుకుంటున్నారు.

ఆ చూపులకే కాళ్ళు వస్తే వాళ్ళ తంపాటికే ఏ సుందర స్వప్నలోక జగత్తులోనో హత్తుకుపోయి ప్రేమ మహత్తులో తలమునకలై వుండేవారు.

అలా ఎంతసేపువున్నారో వాళ్ళకే తెలియదు.

విజయవాడ స్టేషన్ వచ్చి ఎక్కి దిగే పాసింజర్స్ హడావుడితో ఈ లోకంలోకి వచ్చారు.

గబుక్కున చేతిలోని యాపిల్ ముక్కను నోట్లో వేసుకొని ఎవరికి వారు నిద్ర నటించసాగారు.

ఆమెది లోయర్ బెర్త్.

అతనిది ఆపోజిట్ మిడిల్ బెర్త్.

ట్రైన్ స్లోగా స్టార్ట్ అయ్యింది.

కంపార్ట్‌మెంట్ అంతటా నిశ్శబ్దం.

కానీ వాళ్ళ గుండెలో అలవికాని ఆలోచనా తరంగాల మృదుమధుర సంగీతం!

ట్రైన్ స్పీడందుకుంది.

వాళ్ళ ఊహాలు ఊపందుకున్నాయి.

ఉన్నట్లుండి ఆమె గుండెమీద అతను కొన్న బొడ్డుమల్లె చెండుదండ పడింది.

ఊహల్లో విహరిస్తున్న ఆమె కళ్ళలో ఉలికిపాటు.

అది గమనించిన అతని కళ్ళల్లో కలికిదనం.


ఆమె ఆ చెండుని అలానే హృదయానికి అదిమి పెట్టి గుండె నిండుగా ఊపిరి పీల్చింది.

ఆ మత్తయిన గాలిలో ఎన్ని గిలిగింతలో!

ఎన్ని కవ్వింతలో!



ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
కథ రెండవ పేజీ
చదువుతున్నారు



ఎన్ని పులకింతలో!!!

ఆమెకు తానే ఒక మల్లెపూవన్న భావన!

అతనికి తనకోసమే ఆమె విరబూయాలన్న తపన!

అతను కళ్ళతోనే విరివిగా అడిగాడు.

ఆ పూలచెండు తలనిండుగా తురుముకోమని.

అంతకన్నా కొంటెగా కనుకొనల సైగలతో తెలిపింది చేతనైతే నీవే తలలో పెట్టమని.

ఆమె విసిరిన ఛాలెంజ్ అతని మనసు అట్టడుగు పొరల్లో దాకి అంతవరకూ అదిమి పెడుతున్న కోర్కెల హరివిల్లు ఒక్కసారిగా పైకి ఎగబాకింది.

ఏదో చెప్పాలని ప్రయత్నిస్తున్న అతని పెదవుల ప్రకంపనాన్ని గమనించి ఆమెకూడా తన పెదవుల్ని సున్నాలా చుట్టి ఒక తీయని ముద్దు గాలిలోకి వదిలింది.

అసలే విరహంతో తడారిపోయిన అతని పెదవులు ఆమె వదిలిన ముద్దులతో సంగమించి మరింత తిమ్మిరెక్కాయి.

సరిగా అప్పుడే ఆమె మెల్లిగా లేచి వాష్‌బేసిన్‌వైపు పోసాగింది.


ఒక్క క్షణం ఆగి అతనూ ఫాలో అయ్యాడు ఎగిసిపడే హృదయంతో.

డిమ్ లైట్ల కాంతిలో అంతా నిశ్శబ్దం.

ఆమె చేతిలో బొద్దు మల్లెచెండు పుచ్చుకుని మూసిన తలుపు పక్కగా నిలబడింది.


అతను అరసెకను చుట్టూ నిశితంగా పరిశీలించి ఒక్క అంగలో ఆమెను సమీపించాడు.

ఆమె చేతిలో చెండు అతని చేతిలోకి మారింది. ఆమె వెనుతిరిగింది. సుతారంగా ఆ చెండ ఆమె తలలో





ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
కథ మూడవ పేజ
చదువుతున్నారు



తురిమి రెండు భుజాలపై సుకుమారంగా చేతులువేసి ఆమెను తనవైపు తిప్పుకున్నాడు.

అంతే!

అప్పుడు అక్కడ వున్నది ఇరువురు వ్యక్తులు కారు.

అర్ధనారీశ్వరుని ఆకారంలో ఒకే వ్యక్తిలా వున్నారు.

విడదీయలేని అనుబంధంలా పెనవేసుకుపోయిన వారి హృదయాంతరాలలో ఒకరిలో నుండి ఒకరికి అంతర్లీనంగా ప్రవహిస్తున్న భావ తరంగాలకే భాష్యం చెబితే అదొక మధుర కావ్యమే అవుతుంది.

ఆ స్థితిలో వారున్నది కేవలం కొద్ది నిమిషాలే.

కానీ వర్ణనాతీతమైన ఆ అందమైన అనుభవంలో వారు పొందిన తృప్తి ఆజన్మాంతం!

ఆమె నిట్టూరుస్తూ తిరిగి వస్తూ అనుకుంది ఈ తృప్తి చాలు బంకలా పట్టుకునే తుమ్మమొద్దు లాంటి తన భర్తను జీవితాంతం భరించడానికి.

ఏలూరు వచ్చింది.

అతను దిగిపోతూ అనుకున్నాడు. ఈ ఒక్క అనుభూతి చాలు అర్ధరాత్రి అంకమ్మ శివంలా విరుచుకుపడే తారుడబ్బా లాంటి తన అర్ధాంగి నుంచి మానసికంగానైనా తాను దూరమవడానికి.

**వచ్చేవారం మరో**
**సెంటర్ సె**